# ధర్మసాధని

[బ్రాహ్మసాధనాశ్రమ పక్షమున ప్రీతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮. సంచిక ౩౭.

కాకినాడ:—శనివారము, సెప్టెంబరు, ౧౦, ౧౯౨౧.

చందా సం॥ రు ౩. విడిసంచిక అ ౧.

## ఓమ్.

పశుపక్ష్యాదులు నీ సౌందర్యముచే ముగ్ధము లగుచున్నవి. సర్వమానవులును నీ సౌందర్యముచే వ్యామోహితులగుచున్నారు. నీ సౌందర్యమును వర్ణింప వలయునని మేము అభిలషించుచున్నాము. నీ సౌందర్యమును కీర్తింప వలయునని ఉత్సాహ పడుచున్నాము. నీ దర్శనమును మాకేల శాఅము ప్రసాదింపవు? నీ సుందర స్వరూపమును గాంచుటకు మాకు యోగ్యత లేదా? ఓ లావణ్యనిధీ! కరుణించి సర్వ సమ్మోహనమైన నీ సౌందర్యమును మాకు సదా ప్రకటింపుము.

---

## ఆత్మ సమర్పణము.

—:o:—

నీతండ్రి హస్తమును నీవెపుడు పట్టుకొని
శిశువు రీతిగనుండి నడిపింప నొప్పుకొని
తండ్రి రాజ్యమునందు తడబడక నడువు మిక
సర్వంబు నేలెడి సార్వభౌముండగు
స్వామికి నీపైన నెంత ప్రేమయొ చూడు!
విశ్వ బ్రహ్మాండమున్ వివిధ రీతుల నేలు
విశ్వనాథుండగు వినయావతారుండు
నెయ్యముతో నినుజేరి నీ చింతలను దీర్ప
నేర్పుతో నీచెంత నెప్పుడును జనుచుండు
కావున నీవెపుడు కాఠిన్యమును మాని
పణాసముద్రిడో కామిత ప్రేమ నమ్మి
ర్వంబు విడనాడి గురుభావమున జేరి
సర్వంబు నెరిగెడి స్వామిని చేబట్టి
సకలంబు లతనికే సంతోషముగ వదల
మంచిని సమకూర్చు మించిన ప్రేమతో
మంగళ ప్రదుడైన మన జనకుండు.
అప్పుడప్పుడు నీకు ఆనంద శూన్యమౌ
సంఘటనంబులు సమకూరు నేనియు
నాపద లొకవేళ నొదవినను గూడను
నీతండ్రి నడిపింప నీవు జడియకుము
ఆ ప్రభు రాజ్యమున నంతయు సౌఖ్యమే
చీకటేమియు లేదు జ్యోతిర్మయుని ముందు
నీచెడుగు కోరెడి నీ శత్రుగణము
నాతని జూచిన భయము జెందుచును
నాతని యాజ్ఞలో మెలగు చుండుచును
నీమార్గ మెప్పుడును దాటంగరాదు
నిన్ను జడిపించెడి నిఖిల కార్యములును
ఆ ప్రభు జేసెడి యాలోచనములగును
నాజీవితము దిద్ది నన్ను చిత్తరువుగా
చిత్రింప బూనెడి చిత్ర కళానిధి
సర్వకాలంబును సంతోషముతో నన్ను
సాక్షాత్కరింపంగ సకల భయములు విడి
నాయిచ్ఛ వదలుచు ప్రభునిచ్ఛ మెలగుచు
శాశ్వతానందమును సర్వదా బడయుచు
జగదీశు గొల్చుచు జయగానమును చేతు
జయగానమును సల్పి జగతిలో ప్రకటింతు.

(Adapted from Elizabeth Love on 'Trust.')

ఇ. సు. కృ

---

# సత్యాన్వేషణము మన ధర్మము.

—:o:-:o:—

ఏ రూపమున గొలిచిన నేమి, ఏ విధమున పూజించిన నేమి భక్తియుండిన చాలును. "ఇది సత్యమా అది సత్యమా" యని మత విషయముల గూర్చి వివాదపడుట వృథా కాలక్షేపమని కొందఱు చెప్పుచుందురు. కాని మత విషయములందు సత్యాసత్య విచారమును మానివేయుట యెంతమాత్రమును యుక్తము గాదు. యుక్తము గాకపోవుటయే గాక అయ్యది అసాధ్యమని గూడ చెప్పవచ్చును, మనుష్యుడు బుద్ధిసంపన్నుడు. సత్యాన్వేషణమే బుద్ధియొక్క వ్యాపారము. ప్రతి విషయమునందును నిజానిజముల నెఱుంగుటకై మానవుడు పలువిధములయిన ప్రయాసల ననుభవించుచున్నాడు. ఏల యనుభవింపవలెను? సత్యాసత్య విచారమును విసర్జించుట అసంభవము గనుకనే. ఈ సత్యాన్వేషణమునందు అతడు భౌతిక లాభాలాభముల పాటించుట లేదు. నక్షత్ర సంచారమార్గమును నిర్ణయించిన మనకు నోటిలో వచ్చి రాలున దేదియు లేదు. కాని యెచ్చటనో ఉల్కాపాతము కలిగిన తద్రహస్యమును తెలిసికొన ప్రయత్నింపక మన మూరకుండజాలము. భూముల దున్నుకొని పంటల పండించుకొని కడుపార భుజించిన మనకు సంతుష్టి లేదు. నేడు సేద్యమునకు అనుకూలముగా నున్న యీనేల పూర్వమే తీరున నుండెనో నిర్ణయింప యత్నించుచున్నాము. మనతోబాటు ఇపు డీ భూమండలమున నివసించుచున్న జంతుజాలము యొక్క స్వభావాదుల తెలిసికొన్న తృప్తి లేదు. పృథమిపై జీవించి నేడు నిశ్శేషములయిన జీవులయొక్క ధర్మముల గూడ గ్రహింపగడంగుచున్నాము. ఈనాడు ప్రపంచమున గల రాజ్య సామ్రాజ్యముల స్థితిగతుల తెలిసికొన్న చాలదు. గృహములు లేక క్షేత్రములు లేక ఆకలముల మెసవి కాలము గడపుచుండిన ఆదిమనివాసుల చరిత్రను గూడ తెలిసికొన ప్రయత్నించుచున్నాము.

ప్రకృతమున తమ కణుమాత్రమును ఉపయోగపడని విషయముల గూర్చి విచారించి సత్య నిర్ధారణచేయుటకు మానవు లెంత పాటుపడుచున్నారు? ఎంత ధన మిచ్చినను నెవ్వడును నిద్రాహారములు మాని యిట్లు అహోరాత్రములు పాటుపడడు. ఈసత్య విచారమునందు నిమగ్నులై వారు తమ బ్రదుకు తెఱవును గూడ నిర్లక్ష్యము చెసెదరు. సత్యాన్వేషణాతత్పరులై వారు మన్య జ్వరములకును, వన్య మృగములకును, నిలయములగు పర్వత ప్రదేశముల ప్రవేశింతురు. దుస్సహమైన చలిబాధకు సయితము నోర్చి ధ్రువ సమీప సముద్రప్రాంతములకు నరిగెదరు. కుటుంబ సౌఖ్యములకు సయితము నీళ్లు విడిచి పరిశోధనాలయములందే కాపురముండెదరు. పడగాని యీ యిడుమల నెల్ల బడుటలో నుద్దేశమేమి? ధనార్జనమా? గౌరవసంపాదనమా? కాదు కాదు. సత్య నిర్ధారణము.

భౌతిక విషయములను తెలసికొనుటకే మనుష్యు డింత శ్రమపడుచుండ, ఇంత సాహసమును పట్టుదలను కనబఱచుచుండ, సర్వాధారమై, సర్వవ్యాప్తమైన ఆ పరమ శక్తిని ఆ పరబ్రహ్మమును గూర్చి స్పష్టమైన జ్ఞానమును పొందుటయు ఆ బ్రహ్మమునకును మనకును గల సంబంధమును గుర్తించి, మన మెట్లు అతని పట్టున వర్తింపవలయునో సరిగా నిర్ధారణ చేయుటయు అల్పమైన కార్యము కాజాలదు. మత విషయములందు అస్పష్టములును సంధిగ్ధములు నైన అభిప్రాయములను కల్గియుండుట మనుష్యున కెంతమాత్రమును శ్రేయస్కరము గాదు. సత్యమును నిర్ధారణ చేయగల బుద్ధిగలవాడగుటను బట్టియే భగవద్విషయములందును సత్యమును కన్గొనుటకై మానవుడు ప్రయత్నింపవలసిన వాడని కరతలామలక మగుచున్నది.

ప్రా. స.

# అసూయాపరులు.

—:-o-:—

[ శ్రీ ఉమర్ అలీషా కవిగారు. ]

ఉఖలమష్ అను దేశమునకు ప్రభువైన రారాజు సౌధాంతరమున నొక సుగుణ ధురీణుడైన బాలకుడు, అన్నివిధముల రాజానురాగమునకు తగినవాడై మసలుచుండెను. వాడొక సామాన్య కుటుంబమునకు చేరిన భటుని కుమారుడు,

చ. ధనమున పేదవాఁడయిన దాను కులంబున పేదగాఁడు స
జ్జనుఁడు వృథాభిమానమున సాగఁడు కల్లపథంబులందు నే
ర్పును సువివేకముఁ గలిగి రూఢమతిఁ బొరిగొల్పు నెప్పుడా
తనికి లభించె భాగ్యము ముదంబున శైశవ వేళ మెచ్చఁగన్.

తే. గీ. తెలివిచేతను నాతని తలకు మీఱి
భాగ్య నక్షత్ర కాంతులు పరిఢవించె
నతఁడు పైడాయె గాక బాహ్యాంతరమున
శుచియు సౌజన్యమును దాల్చి శోభజెందు.

తే. గీ. భాగ్య మనునది నిపుణత వలనెగాని
ధనము గలిగిన భాగ్యంబు దనరఁబోదు
తెలివిచేతను పూజ్యత గలుగుగాని
వయసు చేరాదు మర్యాద వసుధయందు.

ఇట్లుండ వాని సహచరు లాతని కలిమి సహించలేక యసూయజెంది, ఏదో మిషపై వానిని చంపివేయ సమకట్టిరి.

క. భగవంతుఁడు కాపాడిన
పగవాఁ డాయుధము బూని వచ్చిన తన కే
మగును జగంబు పరాత్పరుఁ
డగుణుని వశమందు గల దహర్నిశ మరయన్.

తే. గీ. మిత్రుఁడై హరి కాచిన శత్రుఁడేమి
చంపగలుగును కరమున శస్త్రమున్న
కుంభవృష్టిగ మేఘంబు గురియుచుండ
తాటియాకు మంటను దాని తాఁకవశమె.

ఈబాలకుని సహచరులు కడతేర్చుటకు జరిగిన ప్రయత్నపు వృత్తాంతము రాజునకు తెలిసి మిగుల ఖేదపడి వారిని శిక్షించి, నీకిట్టి కీడు వారేల సేయ నూహించినారని అడిగెను.

బాలకుడు—దేవా! నాయెడ తమకున్న వాత్సల్యము వారి కన్ను కుట్టుచున్నది. నే నీ గౌరవమునుండి వంచింపబడు వరకు వారికి తృప్తి రానేరదు.

రాజు—నీవు వారి కేమైన ద్రోహంబులు బలికితివా?

బాలు—లేదు.

చ. ఒరులను నొవ్వనాడ మది నోడి చరింపుచు నున్న నన్ను వా రెటిగి యసూయచే పగతుం రే మొనరింతురు? వారియంత వా రుతికెద రగ్నిబోలు వగనోర్వని కూళ గావగాద సీ మరణము కన్న వారలకు మార్గము లేదు విషాద మార్పంగన్.

రాజు విని అగునగును.

మ. ఖలుం డత్యంతము దూరుచుం డొరుల భాగ్యంబుల్ యశస్సాంద్రముల్
విలయం బొటుపు సూర్యునిన్ బగటినిన్ వీక్షింపంగా లేని గ బ్బిలముల్ భానుని దూటితట్లు తరణీ బింబంబు దప్పేమి గ బ్బిలపుం గన్నులు పోవ మేలగును వే ల్లెన్ బ్రశంసింపంగన్.

# ఉద్బోధనము.

—:-o-:—

[శ్రీ కింతాడ నమశ్శివరావుగారు.]

తే॥ గీ॥ పొట్టకూటికి పనులందు పొద్దు గడిపి
దిరుగుటే నీకు విధియని దెలియ బోక
సతము నానంద మూతిన్ని సంస్మరించి
ఆత్మ సంతోషమును బొంద నరయు వేల.

తే॥ గీ॥ ధనులను గాంచి నీమది దిగులు బొంది
నీకు గల దానిలో కొంత నిడువ దేల
దైవ సంపద మని మది దలుప నేల
పరమ పిత భక్తి ప్రవహింప బోద వేల.

తే॥ గీ॥ బ్రతుకుటే ధర్మమని నీవు బ్రమయ బోక
పరుల సౌఖ్యంబు కోరి నీ యొడలు వంచి
దేశ సేవ జేయ మనసు తిప్ప వేల
ఈశ్వరాజ్ఞను దీకింప విడియ వేల.

తే॥ గీ॥ సత్యమును నమ్మి దేవుని సాయ మడిగి
దయను మది దాల్చి పరమేశు దలచి వేడి
న్యాయమే స్వర్గమని గాంచి నడువ వేల
శాశ్వతానందమును జేర చనవ దేల.

తే॥ గీ॥ ఘనుల చరితంబు విని మంచి గొనవ దేల
దివ్య విజ్ఞాన మూతిన్ని దెలియ వేల
మానసంబున విశ్రాంతి బూన వేల
మోక్షదాయకా యని పిల్చి మొక్క వేల.

# దేవాలయములమీద బూతుబొమ్మలు.

—:o:-:o:—

అందే వెంకటాద్రియ్య గారిట్లు వ్రాయుచున్నారు:—

సర్వవ్యాపియగు భగవంతునికి ఆర్యులు ఏలనో దేవాలయములు కట్టించి అందు భగవంతుని గా ఒక విగ్రహము నుంచి దానిని పూజించుట మనము చూచుచున్నాము. అట్టి స్థలములు పవిత్రములని అందరును ఎంచుచున్నారు. దేవాలయములు ప్రతి గ్రామములోను ఉన్నవి. అందు కొన్ని ముఖ్యముగా జగన్నాధము మొదలగు స్థలములు పవిత్రములుగను యాత్రాస్థలములుగను, అక్కడకు పోయిన పాపములన్నియు విమోచన మవునని ఒకనమ్మకము కలిగియున్నారు. అట్టి పవిత్రత గాంచిన ఆ దేవాలయముల మీదనే పచ్చి బూతుబొమ్మలను గాంచుచున్నాము. పవిత్రత గాంచిన అట్టి స్థలములకు బహు శ్రమతో ప్రయప్రయాసలకు ఓర్చి తామేమొ పవిత్రులగుదుమని ఆశతోను, ఉత్సాహముతోను పోవు యాత్రికులు, యాబొమ్మలను తలలెత్తి జూచిన ఎట్టిబుద్ధి కలుగునో యాత్రామహాశయులకే విశదము. లోకములో జరుగని గాంచని వింత బొమ్మలు ఆ దేవాలయముల మీదనే గాంచనగును. దేవాలయముల మీద ఇట్టి బొమ్మలు చెక్కించుట కంటె ఆయా కాలపు దేశ భక్తుల ప్రతిమల నుంచిన నింతకంటె ఎక్కువ ప్రయోజనముండును. ఇట్టి బూతుబొమ్మ లుంచుట ఉపనిషత్తులు మొదలగు సంస్కృత గ్రంధముల వలెను, భాగవతములోని దశమస్కంధము (శ్రీకృష్ణుని లీలలు) మహాపర్వముల యందలి గూఢార్థముల వలె యుండిన సాధారణపు జనులకు ఏమి ప్రయోజనమో తెలియదు. మనము ఇటువంటి బొమ్మలను బహుదూరము పోనక్కరలేదు. కాకినాడ పట్టణములో అలయము వీధిలోనున్న దేవాలయము మీది బూతుబొమ్మలవలన మనము నేర్చుకొనవలసిన నీతి ఏమో తెలిసిన పాఠకులు పత్రికాముఖంబున తెలుప ప్రార్థితులు.

## A. M. Bose Memorial Prizes.

Four prizes of the values of Rs. 30, Rs. 20, Rs. 20 and Rs. 15 will be awarded this year—the first two open to College Students (boys and girls) and the last two to School pupils (boys and girls), of the Brahmo Community. The subjects of the essays are (1) "The place of Raja Rammohun Roy in Nation-building" and (2) "Wherein lies the greatness of the late Mr. A. M. Bose"—the former for the senior and the latter for the junior competitors.

The essays may be written either in English or in Bengali, and must reach the undersigned not later than the 10th November next.

The S. B. Samaj. §
211, Cornwallis Street, § HARAKANTA BOSE,
CALCUTTA. § Secretary, S. B. Samaj.
The 13th August 1921. §

సత్యమేవజయతే

ధర్మసాధని

శనివారము, సెప్టెంబరు, ౧౮, ౧౯౨౦.

# దేశ పురోవృద్ధి ఎట్లు సాధ్యము?

—:o:—

మన దేశమునందు నేడు అనేకులు అనేక విధముల దేశ పురోవృద్ధియే తమ లక్ష్యముగ బెట్టుకొని పాటుపడుచున్నారు. తమ యుద్యమము రాజకీయమని కొందరు, తమ యుద్యమము సాంఘికమని కొందరు, తమ యుద్యమము ధార్మికమని కొందరు తెల్పుచుందురు. రాజకీయ సంస్కర్తలో భిన్నమార్గము లనుసరించువారు గలరు. అటులనె సాంఘిక ధార్మిక సంస్కర్తలలోను భిన్నపథావలంబకులు గలరు. దేశపురోవృద్ధి యను ఏకోద్దేశమును సాధించుటకు శాఖోపశాఖలుగ దేశీయులు సంఘములుగ జేరి కృషి సలుపుచున్నారు. ఆతుర స్వభావులు ఈ భేదములను గాంచి ఖేదపడి ఇతరులు చెప్పు మాటలలో సత్యమేమైన నుండునా యను విచారణ మాని తాము నుడువునది ధర్మమనియు, అన్యులు పలుకునది అధర్మమనియు, తాము దేవ దూతల మనియు, పరులు పిశాచ ప్రేరితులనియు, వక్కాణించుచు తమ వాదముయొక్క యాధిక్యతను స్థాపించుటకు గడంగెదరు. ఆత్రము హెచ్చిన కొలది, అసహనము హెచ్చి, బుద్ధి మట్టుపడి, తాము చెప్పునది తమకె తెలియని గందరగోళమున పడి, ఇతరులను మాత్రము నోటికి వచ్చినట్లెల్ల నిరసించుట, దూషించుట తప్ప వారికి చేయున దేమియు నుండదు. దారుణ దౌర్జన్యకృత్యములు గావించుటకు ప్రకృత పరిస్థితులందు సాధ్యముగాదు గనుక వారు వానికి పూనుట లేదుగాని ఏమాత్రము అవకాశ ముండినను అవి సహితము చేయుదు రనుటకు సందేహము లేదు. ఇది హేతుజ్ఞానయుగ మని, వ్యక్తి స్వాతంత్ర్యము విజృంభించు కాలమని పలుమారు చెప్పుచుండు వారు గూడ పరపక్ష విద్వేషులుగ పరిణమించుట మిక్కిలి శోచనీయము. ఇతరులలో మోసము, దొంగతనము ఉండిన వానిని దాచుట తగదు. వానిని వెల్లడి చేయుట, ఆ కృత్రిమ వర్తనుల బారినుండి దేశమును కాపాడుట ప్రతి ధర్మప్రియునకును విధాయకమె. ఇతరులు కపటులని ఋజువుచేయు భారము వహింపక యూరక పరపక్ష విచారణ వచ్చినప్పుడెల్ల పరుష వచనములు పలుకుట అసహనమును, ఆతురతను తెలుపునని మాత్రము చెప్పుచున్నాము. అసహన స్వభావుల మూలమున ధర్మ పరిశీలనమునకును, దేశపురోవృద్ధికే గాక సర్వాభివృద్ధులకును గొప్ప యాటంకము ఏర్పడుచున్నది. దేశమునందు జనులు, దారిద్ర్యము చేత, దురభ్యాసముల చేత, నిరంకుశత్వము చేత నానాబాధలు పడుచు అల్లాడుచున్నారు; విద్యావంతుల సాహాయ్య మపేక్షించుచున్నారు. యుక్తాయుక్త విచక్షణ చేయగల వారు గూడ అసహనముచే, తొందరపాటుచే తమ శక్తిని గోల్పోయిన, దేశమున కెంత నష్టము! దేశ పురోవృద్ధి యెట్లు సాధ్యము! దేశాభివృద్ధికై పూను వారందరు ప్రథమమున సహనశీలురగుట ముఖ్యము.

ప్రతి మానవుడు ఏవో యభిప్రాయములు కలిగియుండుట సహజము. సందేహముచే తములో తామె తర్కవితర్కములు చేసికొనుచు వానిని ప్రకటింపకయె తమలోనె నిలుపుకొనువారు కొంద రుందురు. తమకు ఎప్పటికేది సత్యమని తోచిన అది అప్పటికి వెల్లడించుట తమ విధియని బయటికి తమ భావములను తెలుపువారు కొంద రుందురు. ఎల్లకాలము సంశయములకు లోనవుచు ఏదియు నిర్ధారణ జేసికొన జాలకుండుటవలన జీవితము గడచుటయె దుర్ఘటము. ఏదియు నిశ్చయము చేసికొనక మనము ఒక క్షణమయినను బ్రతుకజాలము. నిశ్చితాభిప్రాయములు మనో ప్రపంచమునుండి వెలుపడి వాక్ప్రపంచమున స్వేచ్ఛా విహారము సలుపుచుండినను లాభము లేదు. ఆయభిప్రాయములు కార్యరూపము దాల్చునప్పుడె వాని సత్యాసత్యములు తేటపడును. ఒకరు ఏదో గింజను తెచ్చి అది మంచిదని ఏవో కారణములు చెప్పుచు వాదించుటవలన నేమైన ప్రయోజన ముండునా? దానిని భూ

మిలో పాతి మొలిపించి, చేదుకాయలు గాక తియ్యని పండ్లను ఫలించుచున్నదని చూపునంత వరకు వాని మాటలు విశ్వసనీయములు గావు. కేవల వాద ప్రతివాదములతో సత్యమును నిర్ణయింప జూచువారు ఆత్మవంచనమునకు వశులు గావచ్చును. యుక్తికొక దారి యుండదు. అభిప్రాయములు, వాచా చెప్పుటయె గాక కార్యరూపము నొందించుటయు ప్రతి సత్యాన్వేషణపరుని కర్తవ్యము. దేశ పురోవృద్ధి గోరు వారికి కడుపులో నీళ్ళు కదలకుండ చల్లగ గూర్చుండి యిది మంచిది, అది చెడ్డది యని నిర్ణయించుచు వాక్చతురత కనబరచుట తగదు. యథార్థ దేశాభిమాను లెల్లరు మనో వాక్ప్రపంచము లందలి విహారములతో సంతుష్టినొందక కార్య క్షేత్రమునకు దిగవలెను.

ఇక సత్య నిరూపణము తేలిక యగును. సత్యము సుందర స్వరూపముతో ప్రత్యక్షమగును. దానిని కాదనుటకు ఎవరికి శక్యము గాదు. అసత్యము మమ్ములో, దూళిలో కలిసి తల యెత్తలేక నశించును; అదృశ్యమగును. దానిని గూర్చి చింతించువారె యుండరు. ఇక సత్యము శత ముఖములతో, సహస్ర ముఖములతో గాన్పించును. సత్యము కేవల రాజకీయము గాని, కేవల సాంఘికముగాని, కేవల ధార్మికము గాని గాక, రాజకీయమును, సాంఘికమును, ధార్మికము నైనట్లు పొడగట్టును. మతసాంఘిక రాజకీయ విషయము లందలి యంతర్భేదములు సత్యము యొక్క భిన్న ముఖములవలె గన్పట్టును. సత్యము ఏ యొక్కటి యందున్నదో గాక భిన్న మానవులందు భిన్న విభాగములుగ విలసిల్లునదియె యని నిరూపితమగును. సత్యముగల సమస్త వాదములు సామరస్యము నొందును. భిన్నోద్యమములు పరస్పర విరుద్ధములు గాక అన్యోన్య సహకారులయి, యైక్యత గాంచును. అట్లు వివిధ సత్య శాఖలు సామరస్యముతో నైక్యత జెందగ అఖండ సత్యవాహిని బయలుదేరి నలుగడల ప్రవహించి దేశము నంతను ఫలవంతము, పునీతము చేయును.

---

మలబారులో అల్లరులు:—మాపిళాలు ఏ కారణముచే నైన నేమి దౌర్జన్యమునకు గడంగి సంఘాల కు[illegible]ించుచున్నాము. ఈశ్వరుడు వారికి శాంతము ప్రసాదించును గాక యని ప్రార్థించుచున్నాము.

---

మద్యపాన నిషేధము, బరంపురము:—

బరంపురంలో కొందరు యువకులు, సారా దుకాణముల దగ్గర మద్యపాన నిషేధము గూర్చి ప్రజలకు బోధ చేయుచుండగ దుకాణదారుడు పట్టణములో రహస్య దుకాణములు, లెక్కకు మిక్కుటముగా పెట్టి అమ్ముచున్నట్లు తెలియుచున్నది. యీ బరంపురం రక్షక భటులను, రక్షక భటాధిపతిని, దుకాణదారుడు కుమ్మక్కు విషయమై దుకాణము దగ్గర పెట్టుకొని, యువకులను దౌర్జన్యమునకు దింపుచున్నాడు గాని, యువకులు అతి శాంతము వహించి పని జేయుచున్నారు. మొన్నటి దినమున ఒక యువకుని ముఖముమీద సారాతో ఒకడు కొట్టెను. గాని, అతి శాంతము వహించి ఆ సారాతో కొట్టిన సోదరుని సత్కరించి పంపివేసిరి. యువకులు రహస్య దుకాణము కనుగొని ఆవీధిలో బోధ సల్పుచుండగా ఆ రహస్య దుకాణదారుడు మాపైకి సింహమువలె లేచి నానా దుర్భాషలాడి తిట్టినను అతి శాంతము వహించి అసహాయోద్యమమునకు భంగము రాకుండ నటుల యువకులు పని జేయుచున్నారు. ఈశ్వరుడు అభయ హస్తమిచ్చి యీ దేశమునుండి మద్యపానము కుంకటి వేళ్ళతోడ ఊడబెరుకును గాక యని ప్రార్థించుచున్నాడను' అని ఆరధి లింగరాజులుగారు వ్రాయుచున్నారు. బరంపుర యువకులు జూపుచున్న యుత్సాహము, శాంతము ప్రశంసనీయములు. బంగారము యొక్క మేలిమి అగ్నియందు విస్పష్టమగును. సత్యముయొక్క శ్రేష్ఠత శిలువపై నిరూపితమగును. సత్యము చేపట్టిన వారు కష్టముల సహించి తీరవలెను.

---

ఒక ప్రాన్సు దేశ పండితుడు:—

శాంతినికేతనమున స్థాపింపబడిన 'విశ్వభారతి' అను అంతర్జాతీయ విశ్వ విద్యాలయమున అధ్యాపకులుగ నుండుటకు ప్రాన్సు దేశమునుండి సిల్వియన్ లివి పండితుడు వచ్చెదరని తెలియుచున్నది. హిందూదేశ పూర్వ చరిత్రమును పరిశోధించుటకయి వారిదివరకు చాల కృషి సలిపిరి. కొంత కాలము వారు నేపాళమున నుండి బౌద్ధమత లిఖిత పత్రముల పరిశీలించి వానిని ఫ్రెంచి భాషలోనికి తర్జుమ చేసిరి. ఇట్టి మహనీయుడు మన దేశమునకు వచ్చునను వార్త సంతోషకరముగ నున్నది.

---

# అన్యాయ పరిచయము.

జీవకారుణ్య బోధకులు, ఎస్. సుబ్బాజీరావు గారిట్లు వ్రాయుచున్నారు:—

దక్షిణ హిందూదేశమున భాగ్యనగరమని వన్నెకెక్కి నిజాము రాజ్యమునకు రాజధానియై, బహుకాలము యవనరాజుల సమాదరణమునకు లోనై, విరాజిల్లిన దక్షిణ హైదరాబాదు పట్టణమును సందర్శించుటకై వెళ్ళెడి భాగ్యము నాకిటీవలనె ప్రాప్తించి యుండెను. ఈపురమును గూర్చి వినునప్పుడెల్లను తన్నగర సందర్శనోత్సాహ మగ్గలముగ నుండెడిది. తదను గుణంబుగ తద్దర్శన ఫల సంయోగము నాకు గల్గించిన శ్రీ భాగ్యరెడ్డి వర్మ, లాల్‌జీ మేఘజీగారలు కృతజ్ఞులు. దక్షిణ హైదరాబాదు సుమారు ౮ మైళ్ల విస్తృతముగల పట్టణము' విశాల రాజమార్గములు, ఉన్నత సౌధరాజములు. మనోరంజక పుష్పోద్యానములు, హృదయాహ్లాదకర వీణానాదములు, తేజోమయములగు విద్యుద్దీపములు గలిగి యీ పురము చూడ నింపును, సొంపును, నింపునదై కనులను, కర్ణములను, మానసమును జొక్కించెననుట యతిశయోక్తి కాజాలదు.


అహో యిట్టి భాగ్యములకిక్కయైన ఈపురమున గోపురముండి గోంతవరకు జొచ్చి న్యాయచక్షువులచే బరిశీలించు నప్పటికి నాకు గోచరించెడు తదిత రాంశము లేమని వ్రాయగలను, వ్రాయ కెట్లుండగలను? ఇచ్చటి సంఖ్యలో మహమ్మదీయు లగ్రస్థానమును వహించియున్నారు. హిందువులలో నన్ని తెగలవారును గలరు. పూజలు భజనలు గలవు. ధర్మము నధర్మముగను, అధర్మమును ధర్మముగను, తమ వాచాలత్వమున నిరూపించి మానవ ప్రాణరక్షణ జేయజాలిన నిగ్రహానుగ్రహ దక్షులగు మేటి న్యాయవాదులును గలరు. ఇది వేశ్యలకు నిలయము, వ్యభిచార వ్యభిచారిణులకు ప్రత్యక్ష సాదృశ్యము, చోరుల కావాస భూమి, మద్యపానులు, మాంసభక్షకులు నన్ని జాతులలో, నన్ని స్థలములలో గోచరింతురు. పశుమారకు లపరిమితము, గోహత్యలధికము, ఇక కుక్కుటమేషాదియల్ప జీవహత్యలకు మేరయే లేదు. ఈ పట్టణము రక్తపాతమునకు బాత్రమైనది. సర్వవేళల నీ పురమునకు సహజమైన ధర్మము. ఇచ్చట ప్రతి సంవత్సరమునను ఆషాఢ మాసమునందు రెండు దినములు దేవీపూజ లనుపేర సికిందరాబాదున నొక మహోత్సవము గావింతురు. అచ్చట దుర్గాలయ మొకటి యున్నది. ఆ ఆలయమున పూజారి బ్రాహ్మణుడు. భక్తులు బ్రాహ్మణులును బ్రాహ్మణేతరులును. పూజాదిన ద్వయమున నీదేవి యెదుట గావింపబడెడి యసంఖ్యాకములగు పశుబలులకును, రక్తపాతము నకును, మితిలేదు. హేయమై భీభత్సాకరమయిన యాకర్మమును జూచుటయే భయంకర పాపకర్మమగుచుండ దాని నెట్లు వర్ణింపగలను! ఈ ఘోరకర్మమునకు, ఈ భయంకర కార్యమునకు, ఈ మహాపాప కృత్యమునకు బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు మొదలగు ద్విజులు కూడ చేయూత నొసగి ప్రోత్సహించుచుండుట యేమి న్యాయమొ నాకెంత మాత్రము నర్థము కాదు. ఈ పురమునందలి ఈ యపచార కర్మములను జూడం జూడ శ్రీ ఆదిపూడి సోమనాథరాయ పండితారాధ్యుని లంకాపుర వర్ణన సీసపద్యము,

సీ॥ ఇరువంక నొక తీరు వరసౌధముల నొప్పు
విస్తారవీథికా నిస్తులంబు
వివిధ పుష్పోద్యాన వేణు వీణాగాన
విద్యుత్ప్రదీపికా విలసితంబు
చతురంగ సైనిక సంచార భూమిక
మల్ల క్రీడారంగ మండితంబు
బహుళ యంత్రోపేత ప్రాకార పరివృత
పటుదుర్గ శోభిత ప్రాభవంబు.

గీ॥ మాంసభోజన పరసతీమాన హరణ
మద్యపానాది పాప సమన్వితంబు
రాక్షసేశ్వర దోర్దండ రక్షితంబు
పాపులకు కాపురంబు లంకాపురంబు.

జ్ఞప్తికిదెచ్చి హైదరాబాదు పురము సర్వపాపములకు కాపురమే యనిపించి హృదయమున కేవగింపు గలిగించు ననుట తథ్యము. మనుష్యులకు న్యాయము లున్నవి. ఒక మానవుడు తోడిమానవుని హత్యగావించి బ్రతికి పోజాలడు. అది న్యాయము గాదని నిరూపించి ప్రత్యర్థికి తగిన దండన విధింప శిక్షాస్మృతులు శాసించుచున్నవి. వానిని న్యాయవాదులు న్యాయస్థానమున ఘోషించి ప్రతివాదిని దండనార్హునిగ గావించుచున్నారు. ఇట్టిచో నీస్థలమున నింతకాలము గ సింటింట ననుదినమును జరిగెడు జీవహత్యలకు మాత్రము న్యాయములేదు. వానిని గూర్చి చింతించి నిలచి వాయెత్తి వాని కిష్టములను దీర్ప ధర్మహితము గ శాస్త్రీను మతముగ జర్చించు వారికిని న్యాయము లేదు.

## Wrist Watches.



రిష్టు వాచీ, లేక, చేతికి ధరించు గడియారము. మంచిరకము 'సిలెండరు' వాచీ నిక్కెలు

| | |
|---|---|
| వెండివి 12″ సైజు | రు. 6-8-0 |
| డిటో 10″ సైజు చిన్నది | 9-0-0 |
| రాత్రులు చీకటిలో కన్పించు ,, రేడియమ్'' చేతిగడియారము | రు. 7-8-0 |
| డిటో లీవరు గడియారము 10 కెంపులు గలది | ,, 20-0-0 |
| డిటో 15 కెంపులు కల లీవరు రిష్టు వాచి | ,, 25-0-0 |

## చలువ జోళ్లు.

——($)——

| | |
|---|---|
| నాలుగు అద్దములు గల మబ్బురంగు జోడు | రు. 6-8-0 |
| డిటో. రెండవ రకము | ,, 5-0-0 |
| డిటో. క్లోరోఫిల్ అద్దములు | ,, 7-0-0 |
| ప్రక్కలను ,, వల్కనైటు'' బిళ్లలును మబ్బురంగు అద్దములును గల ,, లారెన్సు & మాయో'' కంపెనీ వారి "Amulet" | ,, 7-8-0 |

క్యాటలాగులు పంపబడును.

పలయువారు:—

యం. హెచ్. రావు అండుసన్సు,

కాకినాడ. (అని వ్రాసికోవలెను.)

## కేసరి—రత్నత్రయము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగానుపోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళ నొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మ వ్యాధులను కుదుర్చును. 24. డో రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి సుఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్య సమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల.

ఎగ్మోర్, మదరాసు.


## P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళ సన్నిధి, తంజావూరు.

30. మకరధ్వజము:—దీనికన్న శ్రేష్ఠమగు నౌషధ మింకొకటి లేదు. అన్ని రోగములకు వాడవచ్చును. వారము రోజులు ఉపయోగించిన సకల వ్యాధులు తీరును. బలహీనము, తెల్ల పచ్చ శగలు, బహుమూత్రము, బాలింత గుణము, జలుబు, దగ్గు, ఉబ్బసము, బొబ్బలజాడ్యము, అన్ని విధములగు జ్వరములు. నంజులు, కలరా, విరేచనములు, అజీర్ణము, నపుంసకత్వము, తల త్రిప్పుట నీటుకు తృప్తికరములగు గుణము లిచ్చును. తులము రు 24 లు. 1 వారమునకు వుపయోగించు ఔషధము 1 రూపాయి, వి. పి. 8 అణాలు ప్రత్యేకము.

31. వసంత కుసుమాకరము:—మధుమేహము, బలహీనము, అతి దాహము, కాళ్లు చేతులు మంటలు, ఆయాసము, తెల్లశెగ, కడుపుశెగ, ఇంద్రియనష్టము వీటికు నమ్మకమగు ఔషధము. ఇందులో ముత్యము, స్వర్ణము, కస్తూరి మొదలగు మేలైన వస్తువులను చేర్చబడియున్నది. 1 వారమునకు వుపయోగించెడు ఔషధము 5 రూపాయిలు, వి. పి. 8 అణాలు ప్రత్యేకము.

### బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి, చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధముల యొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్త క్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0-4-0 వి. పి. ఖర్చులు సహా 0-6-0

వెంటనె వ్రాసుకొనవలయును.

| | | |
|---|---|---|
| తామర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోష్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫ్రెరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదాసు.

## వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులుగారి

## అమృతామలక తైలము.

శిరస్సును కండ్లను సర్వదా కాపాడును. అన్నివిధ శిరోరోగములను బోగొట్టును. పార్శ్వనొప్పులను మాయము జేయును. కణతనొప్పులను నిర్మూలము జేయును. పీనసరోగముల రానివ్వదు. మెదడునకు బలము కలుగజేయును. కర్ణరోగములను నశింపజేయును. కండ్లకు చలువజేయును. అపస్మారముల దూరముజేయును. తలనరములకు బలమునిచ్చును. నేత్రరోగములకు హితము. మూర్ఛలను బోగొట్టును. తల చుండును బోనణచును. వెంట్రుకలను నెరయకుండ జేయును. వెంట్రుకలను పట్టుకుంచువలె పెంచును. నెరసిన వెంట్రుకలను నలుపుజేయును. యోచన జేయువారికి మిక్కిలి హితకరము. మాడుపోట్లను నిర్మూలము జేయును. విద్యార్థులకు సర్వదా హితము. చర్మరోగులకు మంచిజేయును. తల మంటలను మాన్పును. అధికనిద్రను తగ్గించును. నిద్రలేమిని బోగొట్టును. దీని గుణములు అనుభవజ్ఞులకు తెలుసును.

వెల బుడ్డి 1-కి రు 1-0-0. ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము. క్యాటలాగు ఉచితము.

తంతి విలాసము.
పండిత్ మదరాసు.

ఆయుర్వేదాశ్రమం, 41, ఆచార్ప్పన్ వీధి, జి. టి. మదరాసు.



**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

Printed & Published at the Dharma Sadhani Press, Cocanada, by the Editor, K. Hanumanta Rao.


To M. R. Ry. V. P. *Rs.* *As.*

61 Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School,
Rajahmundry.

RAJAHMUNDRY 12 SEP. 21 6 AM